## మహిళలు చైతన్య మై రాజకీయాలను శాసించాలి

- సామాజిక న్యాయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి



గోవిందరావుపేట, జూన్ 20 (తీన్మార్ న్యూస్):

ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో మహిళల సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి మహిళల పాత్ర చాలా ముఖ్య మైనది దేశ జనాభాలో 90శాతం దళిత బహుజన జనాభా ఉన్నప్పటికీ అందులో సగం జనాభా మహిళా జనాభా నే మన భారత దేశంలో ప్రజాస్వామ్య పాలన కొన సాగుచున్నది ప్రతి వ్యక్తి రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధం తోనే గెలిచి రాజ్య పాలన చేస్తున్నారు. అగ్రకులాలు విద్యా ద్వారా చైతన్యమై ప్రజాస్వామ్యాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని రాజ్యాది కారానికి చేరువై అధికారం చలాహిస్తు సంపదను సహజవనరులను తమ గుప్పిటలో పెట్టుకొని బలోపేతమై ప్రజలను అణిచి వేస్తూ అధికారానికి దూరంచేస్తూ ప్రజా స్వామ్యంను ఖూనీ చేస్తూ ధన స్వామ్యం ను సాగిస్తున్నారు. అణగారిన వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్యం అందని ద్రాక్షగా మార్చారు. ధన వంతులు మాత్రమే ఎన్నికలలో పోటీ చేసే పరిస్తితి అగ్రకులాలు పాలకులు తీసుక వచ్చారు ఇటువంటి ధన స్వామ్యపాలనకువ్యతి రేఖంగా అణగారీన వర్గాలను ప్రజలను మహిళలను చైతన్యం చేసి బలోపేతం చేసి ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాలి. దానికొరకు సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలు ఉద్యోగ సంఘాలు కార్మిక సంఘాలను మేధావులు న్యాయ వాదులు వివిధ కుల సంఘాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్నాం మీరుకూడా గ్రామాలలో మహిళా గ్రూపులను నియమిస్తూ ఓటు అనే ఆయుధంతో ద్వారానే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి ప్రజా స్వామ్య మే బావి తరాల భవిష్యత్తు కాపాడుతుంది అని సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే రవి యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో బత్తుల రాణి కంప హైమావతి, జి స్వరూప, ఎండీ నసిమా, శహబాన, జహీరా తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



ములుగు, జూన్ 20 (తీన్మార్ న్యూస్):

మృతుడి కుటుంబాన్ని మంగళవారం ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ పరామర్శించారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన నల్లెల కిశోర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తస్లీమా మంగళవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివార్పించారు. అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## ప్రైవేటు స్కూళ్ల ఆగడాలను అరికట్టాలి

- ఫీజుల చట్టాన్ని అమలు చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్

ములుగు, జూన్ 20 (తీన్మార్ న్యూస్):



ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు దుర్గం రాజకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విచ్చలవిడిగా ప్రైవేటు స్కూళ్లలో ఫీజులు వసూలు చేస్తున్న యజమాన్యాలపై తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మరియు స్కూళ్లలో ఎలాంటి అనుమతులు లేకుండా నోట్ బుక్స్ అమ్మడం జరుగుతా ఉంది కాబట్టి ఫీజుల చట్టాన్ని అమలు చేయాలని వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు ప్రైవేటు యజమాన్యాల ఆగడాలను అరికట్టి వారికి న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళన పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# దివంగత కుసుమ జగదీష్ సంతాప సభ స్థలాన్ని పరిశీలించిన ముఖ్య నాయకులు

ములుగు, జూన్ 20 (తీన్మార్ న్యూస్):

టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీష్ దశదినకర్మ సందర్భంగా జరిగే సంతాప సభ సమావేశ స్థలాన్ని సభా ప్రాంగణాన్ని టిఆర్ఎస్ ముఖ్య నాయకులు మంగళవారం పరిశీలించారు. ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యకర్తలకు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు అలాగే జిల్లా నుండి తరలివచ్చే నాయకులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వచ్చే నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేకమైనటువంటి పార్కింగ్ సదుపాయాలను మరియు భోజన వసతి మిగతా వాటిని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుములు లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గ%శీ% రమణయ్య, ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, మల్లూరు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముకుందం, మంగపేట ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, జిల్లా నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య, మండల సెక్రెటరీ తిరుపతి, నూనె లింగయ్య,మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దివంగత కుసుమ జగదీష్ గారి సంతాప సభ సమావేశ సభా స్థలాన్ని పరిశీలించిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు..**

టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీష్ గారి దశదినకర్మ సందర్భంగా జరిగే సంతాప సభ సమావేశ స్థలాన్ని సభా ప్రాంగణాన్ని టిఆర్ఎస్ ముఖ్య నాయకులు



పరిశీలించారు, ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు కార్యకర్తలకు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు అలాగే జిల్లా నుండి తరలివచ్చే నాయకులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నుండి వచ్చే నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేకమైనటువంటి పార్కింగ్ సదుపాయాలను మరియు భోజన వసతి మిగతా వాటిని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుములు లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గ%శీ% రమణయ్య, ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, మల్లూరు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముకుందం, మంగపేట ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, జిల్లా నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య, మండల సెక్రెటరీ తిరుపతి, నూనె లింగయ్య,మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవంలో పాల్గొన్న నన్నపునేని





వరంగల్, జూన్ 20 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలన పురస్కరించుకుని నేటి తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 31లక్షల వ్యయంతో నిర్మించిన ఎంఈఓ కార్యాలయం, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, విద్యార్థులు పేపర్స్ తో స్వయంగా తయారు చేసిన డెకరేషన్ వస్తువులతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను తిలకించారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్యం కు మొదటి ప్రాధాన్యత ఇస్తోందని గురుకుల,ప్రభుత్వ పాఠశాలలో గొప్పగా ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. మంచి విద్యను అందించి విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పాటును అందిస్తున్న ప్రతి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యలో ఈ జిల్లాను అగ్రభాగాన నిలబెట్టే విదంగా మనమందరం కలిసి కృషి చేద్దామని ఎమ్మెల్యే అన్నారు. అన్ని రకాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలంగాణ రాకముందు పాఠశాలల పరిస్థితి నేటి పరిస్థితి ఎలా ఉంది అనేది ప్రజలందరూ బేరీజు వేసుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 1001 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. నియోజకవర్గంలో 7 గురుకుల పాఠశాలల,ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసుకొని ప్రతి ఏటా లక్షా 20వేల రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కేసీఆర్ నాయకత్వనా మంత్రి సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో విద్యారంగంలో ఎంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటు ప్రభుత్వ పాటశాలలు అటు గురుకులాలు ఎంతో గొప్పగా విద్యను అందిస్తున్నామన్నారు. ఉద్యోగ సాధనలు మన బిడ్డలు ముందు ఉండాలని 110రోజుల పాటు కొచింగ్ ఏర్పాటు చేసి, భోజనం, మెటీరియల్ తన వ్యక్తిగతంగా అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, డిప్యూటీ కలెక్టర్ అశ్విని, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామిగౌడ్,వస్కుల బాబు ముఖ్య నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## 2వ రోజు భద్రకాళిలో శాకాంబరి నవరాత్రి మహోత్సవములు





వరంగల్, జూన్ 20 (తీన్మార్ న్యూస్):

వరంగల్ నగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి సన్నిధానంలో శాకాంబరి నవరాత్రి మహోత్సవములు రెండవ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం క్షీరాన్న నివేదన నీరాజన మంత్రపుష్పములతో ముగిసింది. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళీ శేషు శాకాంబరీ ఉత్సవ నిర్వహణలో మంగళవారం రెండవ రోజు అయిన విదియ తిథి ప్రకారం దశ మహావిద్యలలో కాళీ క్రమాన్ననుసరించి అమ్మ వారి యొక్క ఆరుమూర్తులలో ఇచ్ఛాశక్తిమయమైన ఉత్సవమూర్తిని కాశాలినిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. అట్లాగే సోడశీ క్రమాన్ని అనుసరించి భద్రకాళి అమ్మవారి యొక్క జ్ఞానశక్తిమయమూర్తిని భగమాలినిగా అలంకరించి అర్చనాదులు జరిపారు. అమ్మవారు రాక్షసులను సంహరించి వారి కపాలములను మాలగా ధరిస్తుంది. అందుకే శాస్త్రాలు అమ్మవారిని కాపాలిని అని కీర్తించారు. మరియు కాపాలియైన శంకరుడికి అన్నపూర్ణ మాతగా బిక్ష పెడుతూ శంకరుడి బ్రహ్మహత్యపాతకాన్ని దూరం చేస్తుంది. కపాలిని అమ్మవారి దర్శనం సేవనం వల్ల ఘోరహెూరాతి పాత్రలు నశించిపోతాయి. అట్లాగే భగమాలిని అమ్మవారు భక్తుల పరిమితమైన కోరికలను తీరుస్తుంది. ఈ 15 రోజులపాటు 15 తిథిలకు ఆదిదేవతలైన అమ్మవారి యొక్క ఒక్కొక్క విభూతిని కార్యక్రమంలో సోడశీ క్రమంలో దర్శించి ఆరాధించే పద్ధతి దేశం మొత్తంలో తెలంగాణ రాష్ట్రంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో మాత్రమే ఉండటం మరియు శాస్త్ర పద్ధతి అనుసరించి ఆరాధన జరపడం పండితుల ప్రశంశలకు పాత్రమవుతుండటమే గాక శాక్త్యాగమ సాంప్రదాయములకు వరంగల్ మహానగరం ప్రతీకగా నిలబడుతుందని ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. ఈవో శ్రీమతి కె శేషు భారతి భక్తులకు కావలసిన వసతులు పర్యవేక్షించారు. మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ జ్యువెలరీ వెరిఫికేషన్ అధికారి కట్ట అంజనీ దేవి, కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే అఖిలభారత అర్చక ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కారంపూడి నరసింహాచార్యులు సమాఖ్య పదాధికారులతో సహా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయబడ్డ సమావేశంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తేదీ 21-06-2023 బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఆచరించబడుతున్న తెలంగాణా ఆధ్యాత్మిక ఉత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ దేవాలయాల్లో జరుపబడుతున్న విశేష పూజాదికములు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను దర్శించడానికి యావన్మంది తెలంగాణ ప్రజలు కదిలిరావాలని కోరారు.

## ఈ నెల 21న జిల్లాలో తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహణ

- జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, జూన్ 20 (తీన్మార్ న్యూస్):

జిల్లాలో ఈ నెల 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉదయం 9. 00 గంటలకు సర్వ మత ప్రార్థనలు నిర్వహించనున్నట్లు అనంతరం జిల్లాలో అన్ని మస్జిద్ లలో, చర్చిలలో, ప్రత్యేక ప్రార్థనలు, ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. మంగపేట మండలంలో హేమాచల లక్ష్మినరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ఉదయం నుంచి నిర్వహించి, ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఇసుక రీచ్‌లు సమర్థవంతంగా నిర్వహించాలి



- అక్రమ రవాణా జరగకుండా పరిష్టమైన చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, జూన్ 20 (తీన్మార్ న్యూస్):

ఇసుక అక్రమ రవాణా జరగకుండా పరిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ ప్రతిపాదించిన ఇసుక రీచ్ లను వాజేడు మండలం 3, వెంకటాపురం మండలం 4, మంగపేట మండలంలో 4 ఇసుక రిచులను తెలంగాణ మైనింగ్ రూల్స్ ప్రకారం డిఎల్ఐసి ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేబిల్ సూచనల ప్రకారం సమయపాలన పాటించాలని, ఇసుక లారీ ఓవర్ లోడ్ అరికట్టుటకు, రాత్రివేళ వాహనాలు రోడ్డు పక్కన పార్కింగ్ వలన యాక్సిడెంట్ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇసుక పర్మిషన్ వివరాలను అటవీ శాఖ వారిని పంపి వారి నుండి క్లియరేన్సు సూచనలు తీసుకోవాలని అయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రామాచారి, టిఎస్ఎండిసి పిఒ శ్రీధర్, జె. తిరుపతి డిఇ ఈఈ ఇరిగేషన్ భద్రాచలం, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ విశ్వప్రసాద్, తహసిల్దార్లు శ్రీనివాస్, సర్వర్, సలీం, నాగరాజు, పేస కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.